# 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు 2023

## అవ్వాతాతలకు తీపి కబురు

- నేటి నుంచి పెంచిన పింఛన్ పంపిణీ
- సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన హామీ అమలు

**పుల్లలచెరువు:** సామాజిక పింఛన్‌దారులకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం తీపి కబురు తెలిపింది. అవ్వాతాతలు, వికలాంగులు, వితంతువులు నూతన సంవత్సరంలో ప్రత్యేక కానుకగా పెంచిన మొత్తాన్ని తీసుకొనున్నారు. పింఛన్ లబ్ధిదారులకు రూ.3 వేల వరకు పెంచుకుంటూ పోతామని ఎన్నికల ముందు వైస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నారు. ఈ మేరకు తాజాగా క్యాబినేట్ భేటీలో జనవరి నుంచి రూ.250 పెంచేందుకు ఆమోదం తెలిపి నేడు పింఛన్ సొమ్మును కూడా అధికారులకు అందజేశారు. దీంతో పింఛన్‌దారుల మోములో ఆనందం వెల్లివిరుస్తోంది. జనవరి 1 నుంచి రూ.2,750 చొప్పున వలంటీర్లు అందజేయనున్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు దర్శి విద్యార్థులు

**దర్శి:** వాలీబాల్ బాలబాలికల సెలక్షన్ అండర్-14, అండర్-17 విభాగంలో మండలంలోని చందలూరు పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు, దొనకొండ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పీడీ అంజిరెడ్డి తెలిపారు. సెలెక్షన్‌లు సింగరాయకొండలో శనివారం జరిగాయి.

# అందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

**మార్కాపురం:** సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయం, ఆలోచనల మేరకు సృష్టించిన నూతన వ్యవస్థలో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని డ్వాక్రా బజారులో మండలంలోని వలంటీర్లు, గ్రామ సచివాలయాల కన్వీనర్‌లతో సమావేశంను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గతంలో కోటా పద్ధతిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొంత మందికే సంక్షేమ పథకాలు అందించేవని, ఒక్క వైఎస్ జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత మాత్రమే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకం అందాలంటే ఎంతోకొంత నాయకులు లబ్ధిపొందితే కానీ అందేవి కావన్నారు. ఎంపీపీ అరుణ చెంచిరెడ్డి అధ్యక్షత వహించగా కార్యక్రమంలో ఎస్.కొండయ్య, మాజీ జెడ్పీటీసీ రంగారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బి.రవిచెన్నారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ జి.శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ ఎల్.మాలకొండయ్య, ఎంపీటీసీ మల్లారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ సచివాలయం కన్వీనర్‌లు, వలంటీర్‌లు పాల్గొన్నారు.

### డైరీ ఆవిష్కరణ

ఏ1 గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ షంషీర్ అలీబేగ్ ఆధ్వర్యంలో స్థానిక మొఘల్ గెస్టు హౌస్‌లో జర్నలిస్టు, న్యాయవాదులకు డైరీ, క్యాలెండర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి హాజరై డైరీలు, క్యాలెండర్‌లను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల కృష్ణా, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.రవీంద్రనాథ్, నియోజకవర్గ కార్యదర్శి అందె నాసరయ్య, జిల్లా నాయకులు కాశిం, బీసీ జనసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీఎల్‌పీ యాదవ్, ఎంపీపీ అరుణ చెంచిరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ జి.శ్రీనివాసరెడ్డి, శ్రీశైలం ట్రస్టుబోర్డు మాజీ సభ్యులు పి.వెంగన్న, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.నారాయణరెడ్డి, తర్లుపాడు మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ రంగారెడ్డి పాల్గొన్నారు.

### న్యూ ఇయర్ వేడుకలకు సిద్ధం

**కొనకనమిట్ల:** నూతన సంవత్సరం సందర్భంగా గొట్లగట్టు, కొనకనమిట్ల, పెదారికట్ల గ్రామాలలో దుకాణాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. స్వీట్లు, కేక్‌లు అమ్మకానికి పెట్టారు. కేకులు, స్వీట్లు కోసం యువతీ, యువకులు, చిన్నారులు ఆశక్తి కనబరిచారు. యువకులు వాట్సాప్ ద్వారా కొత్త, కొత్త మెసేజీలతో పాటు తమ నాయకులకు ముందస్తు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## బొకేలు వద్దు..నోట్ పుస్తకాలే ముద్దు

**దొనకొండ:** కొత్త ఏడాది సందర్భంగా ఆదివారం నాయకులు, కార్యకర్తలు బొకేలు, శాలువలు, పూలమాలలు తీసుకుని రావొద్దని, నోట్ పుస్తకాలు, పెన్నులు తీసుకుని రావాలని ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి శనివారం తెలిపారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు.



## మంత్రి సురేష్ తల్లి థెరీసమ్మకు నివాళి



నివాళులర్పిస్తున్న విక్టర్ ప్రసాద్, వీసీ ఆనందరావు

**మార్కాపురం:** పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాతృమూర్తి థెరీసమ్మ చిత్రపటానికి రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్, రాయలసీమ యూనివర్శిటీ వీసీ ఆనందరావు శనివారం మంత్రి గెస్టు హౌస్‌లో నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## జాలరుల సహకార సంఘ అధ్యక్షుడిగా రామయ్య

**పెద్దదోర్నాల:** మండల పరిధిలోని హసానబాద జాలర్ల సహకార సంఘ అధ్యక్షుడిగా చిత్తలూరి రామయ్య ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. శనివారం జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన్ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా జోగి వెంకట నారాయణ, ఉపాధ్యక్షుడిగా నల్లబోతుల అంకయ్య, పాలక మండలి సభ్యులుగా చిత్తలూరి శాంతయ్య, ఈద వెంకటేశ్వర్లు, కోటపాటి ఉగ్రయ్య, జోగి పెద్ద వీరయ్య, చిత్తలూరి రంగయ్య, శ్రీను ఎంపికయ్యారు. ఫిషరీస్ అసిస్టెంట్ రామరాజు, సభ్యులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

**ముండ్లమూరు:** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన డైరీ, క్యాలెండర్‌ను ఎంపీపీ సుంకర సునీతాబ్రహ్మారెడ్డి, జడ్పీటీసీ తాతపూడి రత్నరాజు శనివారం ఆవిష్కరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నూతన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వాకా జనార్దన్‌రెడ్డి, సూపరింటెండెంట్ రామాంజనేయులు, ఈఓఆర్డీ ఓబులేశు, ఏపీటీఎఫ్ నాయకులు ఎలీషా, లేవి ప్రసాద్, మస్తాన్‌వలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కురిచేడు (దర్శి టౌన్):** కురిచేడు ఎంఆర్‌సీ కార్యాలయంలో శనివారం ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్, స్టిక్కర్ క్యాలెండర్‌లను ఎంఈఓ వస్త్రాంనాయక్ ఆవిష్కరించారు. సంఘ అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బారావు, ఖాజా రహంతుల్లా, సంఘ బాధ్యులు పూర్ణచంద్రరావు, దస్తగిరి, విజయకుమార్, రామసుబ్బారావు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు



మద్దిశెట్టి రవీంద్రకు శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు

**తాళ్లూరు:** నూతన సంవత్సరంతో పాటు వైఎస్సార్ సీపీ నాయకుడు మద్దిశెట్టి రవీంద్ర పుట్టిన రోజు సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు వైఎస్సార్ సీపీ నాయకులు ఏర్పాట్లు చేశారు. దర్శిలో ఆయన నివాసంలో తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు ఐ.వెంకటేశ్వరరెడ్డి, ఎంఎస్‌పీ ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర హౌసింగ్‌వేర్ డైరెక్టర్ ఎంఎ ప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచి హనుమంతరావు, కౌన్సిలర్ వీసీ రెడ్డి, గంగిరెడ్డిపాలెం యలమందారెడ్డి, రమణారెడ్డితో పాటు పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు మద్దిశెట్టి రవీంద్రను సన్మానించి కేక్ కట్ చేసి పంచి పెట్టారు.

## 552 శాఖలతో రూ. 40 వేల కోట్ల వ్యాపారం

**తర్లుపాడు:** ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ తర్లుపాడు శాఖ 6వ వార్షికోత్సవం సందర్భంగా ఖాతాదారుల సమావేశం బ్రాంచ్ ఆవరణలో శనివారం నిర్వహించారు. మేనేజర్ కృష్ణారావు మాట్లాడుతూ ఏపీజీబీ అనంతపురం, కడప, కర్నూలు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలో 552 శాఖలతో 40వేల కోట్ల రూపాయల వ్యాపారం చేస్తోందన్నారు. తర్లుపాడు శాఖ 41 కోట్ల టర్నోవర్‌తో పురోగమిస్తున్నట్లు చెప్పారు. అసిస్టెంట్ మేనేజర్ హెప్సీబా, బ్యాంక్ కరస్పాండెంట్ పి. శ్రీనివాసులు, క్యాషియర్ రాధా అనూష, వ్యాపారవేత్త వి.మోహన్‌రావు, బిల్డర్ ఎం.శివప్రసాద్, ఉత్తమ ఖాతాదారు ఎం.సుప్రజ, ఖాతాదారులు పాల్గొన్నారు.

# 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు 2023
















## ఆర్టీసీ బస్‌ను వెనుక నుంచి ఢీ కొన్ని లారీ

మార్కాపురం రూరల్: ఆర్టీసీ బస్‌ను వెనుక నుంచి లారీ బలంగా ఢీ కొనడంతో ముగ్గురికి తీవ్రగాయాలు కాగా మరికొంతమంది స్వల్పగాయాలతో బయట పడ్డారు. ఈ సంఘన మండలంలోని తిప్పాయపాలెంలో గల నంద్యాల తోకపల్లి జాతీయ రహదారిలో శనివారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కంభానికి చెందిన దాసరి రాజేష్ కన్నాకు ఛాతీకి గాయాలు కాగా మార్కాపురానికి చెందిన సయ్యద్ హుసేన్ మీయా, అర్ధవీడు మండలంలోని పాపినేనిపల్లి గ్రామానికి చెందిన జే.నవీన్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. మార్కాపురం డిపోకు చెందిన బస్సు మార్కాపురం నుంచి 25 మందితో కంభం బయలుదేరింది. అదే సమయంలో గన్నవరం నుంచి మార్కాపురానికి ఐరన్‌లోడ్‌తో బయలుదేరిని లారీ దారి తప్పి కోమిటి కుంట నుంచి కంభం వైపు వచ్చింది. ఈ సమయంలో ఘటనా స్థలంలో ఆర్టీసీ బస్ నుంచి ప్రయాణికులు దిగుతున్న సమయంలో వెనుక నుంచి లారీ వేగంగా ఢీ కొట్టింది. క్షతగాత్రులను 108 ద్వారా జిల్లా వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. ఎస్‌ఐ సుమన్ పరిశీలించి ఆర్టీసీ డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కొత్త సంవత్సర వేడుకలకు మంత్రి సురేష్ దూరం

యర్రగొండపాలెం: రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉండనున్నారు. ఈ మేరకు శనివారం ఆయన కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఈ నెల 26వ తేదిన మంత్రి తల్లి చెరుకూరి థెరిసమ్మ మృతి చెందిన విషయం విదితమే. మంత్రి సురేష్ కుటుంబం విషాద ఛాయలనుంచి కోలుకోలేదు. ఈ పరిస్థితుల్లో ప్రతి ఏడాది యర్రగొండపాలెంలో నిర్వహించే నూతన సంవత్సర సంబరాల్లో ఈ సంవత్సరం మంత్రి పాల్గొనడం లేదని, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యోగులు గమనించాలని కోరారు.

## కర్నూలు జిల్లాకు తరలివెళ్లిన రాష్ట్ర మంత్రులు


నాయకులతో ముచ్చటిస్తున్న మంత్రి అంబటి


నాయకులతో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

పెద్దదోర్నాల: రాష్ట్ర మంత్రులు మండల కేంద్రంగుండా కర్నూలు జిల్లా జూపాడు బంగ్లా, పారుమంచాలకు తరలి వెళ్లారు. టీటీడీ ఆలయ ఈవో ధర్మారెడ్డి కుమారుడు ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో ధర్మారెడ్డి ఇంట జరిగే కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఓ హోటల్‌లో అల్పాహారం తినేందుకు మంత్రులు డాక్టర్ ఆదిమూలపు సురేష్, అంబటి రాంబాబు, డిప్యూటీ స్పీకర్ కోటగట్ల వీరభద్ర స్వామిలు ఆగి, కొద్ది సేపు విశ్రమించారు. ఈ సందర్భంగా మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, మండల వైఎస్సార్ సీపీ నాయకుడు అబ్దుల్ కరీం, రాష్ట్ర బీసీ నాయకులు అలుగుల లక్ష్మయ్యలతో పాటు తదితర నాయకులతో ముచ్చటించారు.

## డాక్టర్ మనోహర్‌రెడ్డి సేవలు ఆదర్శనీయం

ముండ్లమూరు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడేళ్ల పాటు సేవలందించిన వైద్యాధికారి డాక్టర్ మనోహర్‌రెడ్డి సేవలు ఆదర్శనీయమని వైద్యాధికారి జ్యోతి తెలిపారు. మనోహర్‌రెడ్డి ఇటీవల ఒంగోలు మున్సిపల్ వైద్యాధికారిగా బదిలీపై వెళ్లారు. ఆయన్ను శనివారం వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు.
































# 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు 2023

## నూతన సంవత్సర శుభాకాంక్షలు



జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె



ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి

మార్కాపురం: నూతన సంవత్సరాన్ని ఘనంగా జరుపుకోవాలని మార్కాపురం నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి, జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం నూతన సంవత్సరం వేడుకలను శాంతియుతంగా, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుని స్నేహభావంగా ఉండాలని కోరారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ

దొనకొండ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బొరిగొర్ల ఉషా మురళి సమక్షంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి క్యాలెండర్ శనివారం ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ మండల మాజీ కన్వీనర్ కందుల నారపురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మురికిపూడి సుధాకర్, సర్పంచ్ మిండాల నాగయ్య, మండల కో ఆప్షన్ షేక్ గఫార్, పి.మూర్తయ్య పాల్గొన్నారు.






# పార్టీ బలోపేతానికి కృషి



గిద్దలూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా

గిద్దలూరు రూరల్: వలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. పట్టణంలోని విఠా సుబ్బరత్నం కల్యాణ మండపంలో రాచర్ల మండలం, గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని వలంటీర్లు, సచివాలయాల కన్వీనర్లతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వలంటీర్లు, గృహసారథులు, నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా జగనన్న సైనికులుగా పని చేస్తూ పార్టీ బలోపేతానికి పాటుపడాలన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను మన ప్రభుత్వంలో ఎలా పరిష్కరించామో అనే వాటిని ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలో గడప గడపకు మన ప్రభుత్వం నియోజకవర్గంలో ఆలస్యంగా ప్రారంభించినప్పటికీ టార్గెట్ పూర్తి చేయాలన్నారు. బందెల్‌దొడ్డి సచివాలయ పరిధిలో 22 మంది వలంటీర్లు, ఇద్దరు కౌన్సిలర్లు ఉండగా అక్కడి ప్రజల నుంచి వచ్చిన సమస్యలు కేవలం 25 మాత్రమే అన్నారు.

**న్యూ ఇయర్ వేడుకలు**

ఎమ్మెల్యే అన్నా రాంబాబు నివాసం వద్ద శనివారం ముందుగానే న్యూయర్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేశారు.

**ఫొటో గ్రాఫర్లకు అండగా నిలుస్తా..**

ఫొటోగ్రాఫర్ల సంఘానికి అండగా నిలుస్తానని స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. తన నివాసంలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శనివారం అన్నా రాంబాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఫొటోగ్రాఫర్లు తమకు గిద్దలూరు పట్టణంలో సంఘ కార్యాలయం భవనం కోసం స్థలం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు.

**తన కుటుంబాన్ని కించపరచడం సమంజసమా?**

తనను.. తన కుటుంబాన్ని, కులాన్ని కించపరిచేలా మాట్లాడిన ముగ్గురు వ్యక్తులను మాత్రమే తాను తిట్టానని ఎమ్మెల్యే అన్నా రాంబాబు శనివారం పట్టణంలోని విఠాసుబ్బరత్న కల్యాణ మండలంలోని వలంటీర్ల, సచివాలయ కన్వీనర్ల సమావేశంలో తెలియజేశారు. వారిపై నేను ఆగ్రహానికి లోనైన మాట వాస్తవమే కానీ.. కొన్ని పత్రికల్లో మాత్రం తాను కేవలం ఒక సామాజిక వర్గానికి చెందిన వారిని మాత్రమే తిట్టినట్లు రావడం ఎంత వరకు సమంజసం అన్నారు. ఒక పార్టీలో ఉంటున్న ఇంత మంది మధ్య కొన్ని అభిప్రాయ బేధాలు ఉండటం సహజమేనని.. వాటిని సవరించుకుంటామన్నారు. ఆయా కార్యక్రమాల్లో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, నియోజకవర్గం పరిశీలకులు బంగారు శ్రీనయ్య, రాచర్ల ఎంపీపీ ఖాశీంబీ, గిద్దలూరు జెడ్పీటీసీ బుడతా మధుసూదన రావు, వైస్ చైర్మన్లు ఆర్.డి.రామక్రిష్ణ, కాతా దీపిక, మాజీ ఏఎంసీ కోటా నరసింహులు, వైఎస్సార్ సీపీ నాయకులు, డా.భూమా నరసింహారెడ్డి, గోన రంజిత్‌కుమార్, డా.జే.వి.నారాయణ, ముద్దర్ల శ్రీను, సి.ఆర్.ఐ.మురళి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు షేక్.మస్తాన్‌వలి, దమ్మాల జనార్దన్, ఫొటోగ్రాఫర్ల సంఘం నాయకులు బొంతా ప్రభాకర్‌యాదవ్, శరత్‌బాబు, ఖాన్, సుబ్బారాయుడు, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అన్నా

# ప్రభుత్వానికి నివేదికలు సిద్ధం



మాట్లాడుతున్న చైర్మన్ కృష్ణ



మాట్లాడుతున్న వైస్ చైర్మన్ ఇస్మాయిల్

మార్కాపురం టౌన్: రాష్ట్రం ప్రభుత్వం సూచించిన లెక్కల ప్రకారం పింఛన్‌లపై సచివాలయం నుంచి నోటీసులు పంపామని, వాటి సవరణ కోసం ప్రభుత్వానికి లేఖ రాస్తామని మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీ కృష్ణ అన్నారు. శనివారం పొట్టి శ్రీరాములు కౌన్సిల్ సమావేశ మందిరంలో మున్సిపల్ అత్యవసర సమావేశంను నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ విద్యుత్ మీటర్ రీడింగ్ 500 యూనిట్‌లు, ఇంటి నిర్మాణం 1500 చదరపు అడుగులు ఉండేలా ప్రభుత్వానికి నివేదికను పంపనున్నట్లు తెలిపారు. ప్రజలు ఆందోళన పడాల్సిన పనిలేదని అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని సమావేశంలో తెలిపారు. వార్డులో విద్యుత్ స్తంభాలు లేక వీధిలైట్లు వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ సభ దృష్టికి తెచ్చారు. ఆవుల బెడద ఎక్కువగా ఉందని వాటిని ఆడవులకు తరలించాలని కోరారు. వార్డులో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కౌన్సిలర్ హర్షిత బాబి సభ దృష్టికి తెచ్చారు. ఫాగింగ్ చేయకపోవటంతో వార్డులోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూరగాయల మార్కెట్‌లో రైతులకు గిట్టుబాటు ధరలేదని, వినియోగదారులకు సరైన ధరలకు కూరగాయలు అమ్మకాలు జగరటం లేదని మున్సిపల్ ధర్మకాటాను ఏర్పాటు చేయాలని కోరారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారిని శ్రీలక్ష్మిని పట్టణ అభివృద్ధికి రూ. 37 కోట్లు అడిగామని, అందులో రూ. 20 కోట్లకు హామీ ఇచ్చారని చైర్మన్ కృష్ణ తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో పట్టణ అభివృద్ధి చేపడతామని తెలిపారు. ప్రతిపాదనలను ఎప్పటికపుడు తనతో పాటు ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి చర్చించి ప్రభుత్వానికి పంపుతున్నామన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ గిరి కుమార్, మేనేజర్ శ్రీనివాసన్, కౌన్సిలర్‌లు, అధికారులు పాల్గొన్నారు.

## రోగులకు దుప్పట్ల పంపిణీ

పొదిలి: స్థానిక సామాజిక వైద్యశాలలో శనివారం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి చేతుల మీదుగా రోగులకు దుప్పట్లు, పండ్లు, రొట్టెల పంపిణీ చేశారు. పేరం పాపిరెడ్డి చారిటబుల్ ట్రస్టు తొమ్మిదో వార్షికోత్సవం చైర్మన్ పేరం సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. దుప్పట్లను సుభాష్‌రెడ్డి సమకూర్చారు. ట్రస్టు చేస్తున్న సామాజిక సేవలైన మొక్కల పెంపకం, నీటి సరఫరా కార్యక్రమాలను శ్రీనివాసులరెడ్డి అభినందించారు. ముందుగా ఆర్అండ్‌బీ అతిథి గృహంలో కేక్ కట్ చేశారు. సభ్యులకు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. డాక్టర్ రఫీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ డి.శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ నూర్జహాన్ బేగం, బీసీ సెల్ అధ్యక్షుడు పులిగొర్ల శ్రీనివాసులు, కల్లం వెంకట సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి జి.చెన్నారెడ్డి, పార్టీ మాజీ కన్వీనర్లు జి.శ్రీనివాసులు, ఆర్.వెంకట రామిరెడ్డి, ఫిరోజ్, మస్తాన్‌వలి, బిజ్జం శ్రీనివాసరెడ్డి, పేరం చెంచిరెడ్డి, ట్రస్టు సభ్యులు కామిరెడ్డి నాగార్జునరెడ్డి, శ్యాంసన్, అశోక్, నరసింహారెడ్డి, మల్లిఖార్జునరెడ్డి, కొండారెడ్డి పాల్గొన్నారు.

## రుణాలు సకాలంలో చెల్లించాలి

తాళ్లూరు: పొదుపు సంఘాల సభ్యులు తీసుకున్న బకాయిలు సకాలంలో చెల్లించి నూతన సంవత్సరంలో మరింత ఉత్సాహంగా పని చేయాలని ఏపీఎం దేవరాజ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో శనివారం మండల మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన సంవత్సర వేడుకలు సర్పంచి మేకల చార్లెస్ సర్జన్ కేక్ కట్ చేసి ప్రారంభించారు. ఎంఎంఎస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, కార్యదర్శి సత్యవతి, కోశాధికారి సుభాషిణి, సీసీలు కోటేశ్వరమ్మ, సుశేంద్ర పాల్గొన్నారు.









































